# కొన్ని కథలు..
# మరికొన్ని కవితలు...



## తేజారాణి తిరునగరి

Konni kathalu...Marikonni kavithalu

by

Tejarani Tirunagari

tejarani.t@gmail.com

Price ...Rs 60/

First Edition ...March 2019

cover page concept
manrobo creations

cover page
sreekanth

copies available at
kinige.com
manrobocrations@gmail.com
www.manrobo.com

# (కథ)   గెలిచి ఓడిన నేను...?

గెలవడం అంటే మనం ఆనందంగా వుండడం కాదు.....

ఇతరుల ఆనందాన్ని రెట్టింపు చేయడం

***

మొదటిసారి సంతోషంతో ఏడుస్తున్నాను

మొదటిసారి ఏడుపును ప్రేమిస్తూ ఏడుస్తున్నాను

మొదటిసారి గెలుపులోని ఆనందాన్ని,అందమైన ఓటమిలోని గెలుపును ఆస్వాదిస్తూ ఏడుస్తున్నాను

మనస్సు పొరల్లో కమ్మిన అజ్ఞానపు చీకటి తెరలు తొలిగిన క్షణం.....

గతమా నా గెలుపు అనే ఓటమిని ఈ ప్రపంచానికి తెలియజేయవూ...

***

కొందరికి గెలుపు అవసరం

కొందరికి గెలుపు ఒక వ్యాపారం

కానీ నాకు మాత్రం గెలుపు .....?

ప్రతీ విషయంలో నేనే గెలవాలన్న మూర్ఖత్వం..

నా జ్ఞాపకాల పొరల్లో కన్నీటి పాటు నిలిచిన విషాదక్షణాలు...

ప్రతీ కథకు ఓ ప్రారంభం వుంటుంది.

ప్రతీ కథకు ఓ ముగింపు వుంటుంది...

ఈ కథ,నాకథకు ప్రారంభం నా అమాయకత్వం అయితే ముగింపు మాత్రం నాలోని పశ్చాత్తపమే...

నాకు వూహ తెలిసాక నాకు తెలిసిన పదం గెలుపు...

నేను అనుకున్నదే సాధించాలి...

ఆ ప్రయత్నంలో నేనెవర్నీ లేక్కచేసేదాన్ని కాదు.

చివరికి నాకు జన్మనిచ్చి నామూలంగా ప్రాణాలు కోల్పోయిన నా తండ్రితో సహా...

ఇది నా మరణ వాగ్మూలం కాదు...నా అంతర్మథన నేపథ్యం.

***

నాకు వూహ తెలిసేసరికి అమ్మ చనిపోయింది.అమ్మలేని బిడ్డనని.ఒక్కగానొక్క కూతురిని అని నాన్న చేసిన గారాబం బాగా గుర్తు.

ఆ గారాబం నాలో పొగరును పెంచిందేమో...

చిన్నప్పుడు స్కూల్ లో బెంచీలో నేను మాత్రమే కూచోవాలని పట్టుబట్టేదాన్ని...

నాన్నకు వున్న డబ్బు,పలుకుబడి,ఆ స్కూల్ మేనేజ్మెంట్ మీద నాన్నకు వున్న పట్టు వల్ల నేను అనుకున్నది సాధించుకున్నాను.నేను గెలిచాను...రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా?

అలా ...ప్రతీ విషయంలో మూర్ఖత్వం తాలూకు గెలుపును సాధిస్తూ వచ్చాను....

నా కోసం నాన్న ఎన్నో వ్యాపారాలు మానుకున్నాడు.కానీ నేను మాత్రం నాన్నను వదిలి సీటిలో వున్న కాలేజీ కాదని చదువు పేరుతో  విదేశాలకు వెళ్ళిపోయాను.

అయినా నాన్న నన్నే గెలిపించాడు.నా కోసం నేనెక్కడ వుంటే అక్కడికి వచ్చేవాడు.

నాన్నను గెలుస్తున్నానని నేను అనుకున్నది సాధిస్తున్నానని అనుకున్నాను కానీ నాన్న మాత్రమే నన్ను గెలుపిస్తున్నాడని,తను ఓడుతూ నన్ను గెలుపిస్తున్నాడని...

నాన్న ప్రేమ ముందు నేను ఓడిపోతున్నానని ఆ క్షణం అర్థం కాలేదు.

అలా మొదలైన నా ప్రయాణంలో పరిచయం అయిన సహప్రయాణీకుడు,,నేను ప్రేమించినవాడు నా జీవితంలోకి ప్రవేశించాడు.

వయస్సు పరుగెత్తే గుర్రం లాంటిది కాబోలు...

## వైరస్ "పనిష్మెంట్"...

సాహసం అంటే మొసలి నోట్లో తలా పెట్టడం కాదు...పాములతో సహవాసం చేయడం కాదు...పులితో బోనులో ఉండడం కాదు...మృగాళ్లను వెంటాడి వేటాడి వేటువేయడం....నా డైరీలో చివరిపేజీ ...

***

ఆ దీవిలోకి ప్రవేశించడానికి ఇంకా పదిహేను నిమిషాల వ్యవధి వుంది.బోటులో నిలబడి ఆకాశం వంక చూస్తోంది ఆమె .తుఫాన్ హెచ్చరిక లేకపోయినా సునామీ ముంచుకు వస్తుందన్నంత భయానక వాతావరణం .ఆ బోటులో ఓ మూలన ఎనిమిమంది మగవాళ్ళు వున్నారు.వాళ్లంతా కాళ్ళూ చేతులు కట్టివేయబడి వున్నారు.పద్దెనిమిదేళ్ల వయస్సు నుంచి అరవైఎనిమిదేళ్ళ వయసుల వరకూ వున్నారు.

వాళ్ళో నూనూగుమీసాలు కూడా రాని కుర్రాడు డబ్బుతో తెగబలిసిన వాళ్ళు,పోలీస్ అధికారి కొడుకు,మంత్రి తనయుడు,గుండా పుత్రరత్నం,మాఫియా కుడిభుజం వున్నారు.ఆడవాళ్ళ మీద యాసిడ్ దాడులు చేసినవాళ్లు,పాశవికంగా అమ్మాయిల మీద లైంగికదాడి చేసినవాళ్లు...నిర్భయహంతకులూ వున్నారు.బెయిల్ మీద కొందరు...అండదండలతో మరికొందరు అండర్ గ్రౌండ్ లో వున్నవాళ్లూ వున్నారు.

వాళ్ళల్లో మొదటిసారి ప్రాణభయం కనిపిస్తుంది.ప్రాణభయం కన్నా ఇంకేదో భయం..తాము ప్రాణాలతోనే ఉంటామా?లేదా??ఆ లేదా ఏమిటో కూడా అర్థం కావడం లేదు.

పాతికేళ్ల వయసున్న ఆమె జీన్స్ ప్యాంటు ,రౌండ్ నెక్ టీ షర్ట్ వేసుకుంది.పైన ఆకాశంలో మేఘాలు దట్టంగా అలుముకున్నాయి.ఏ క్షణమైనా వర్షం కుంభవృష్టిగా మారుతుందన్న బలమైన భయంకరమైన హెచ్చరిక కనిపిస్తోంది.

"మేడం మనం ఎంత త్వరగా దీవిలోకి వెళ్లి వెనక్కి వస్తే అంత మంచిది.ఈ వాతావరణంలో మనం ప్రయాణించలేము...అలా అని ఆ దీవిలో మనం ఎక్కువసేపు ఉండడం కూడా శ్రేయస్కరం కాదు "బోటును నడిపిస్తున్నతను చెప్పాడు.

"ఒకే ఒకవేళ అంతలా అయితే నువ్వెళ్ళిపో..నేను వుంటాను...రేపు వాతావరణం అనుకూలించాక  నన్ను తీసుకువెళ్ళు"ఆమె దృడంగా చెప్పింది,.

"మీరా ?ఒంటరిగా ఈ దీవిలో ఉండడం చాలా ప్రమాదకరం...క్రూరమృగాలు కాదు..నరమాంస భక్షకులు కూడా ఈ దీవిలో వుంటారు..అందుకే ఈ దీవి వైపు రావద్దనిచెప్పాను.ఇటువైపు బోట్లు కూడా రావు.దీన్ని ప్రమాదకరమైన దీవిగా ప్రకటించిన విషయం మీకూ తెలుసు కదా మేడం  .చాలా ప్రమాదకరమైన దీవి ఇది"అతను చెప్పాడు.

"అందుకే ఈ దీవిలోకి వద్దామన్నాను.ప్రమాదాలతో ఆట నాకు వేట లాంటిది.క్రూరమృగాలు వేటాడ్డం కన్నా క్రూరమైన మనస్తత్వం వున్న క్రూరమైన మృగాళ్లను వేటాడ్డం అలాంటి సాహసం చేయడమే నా లక్ష్యం " అంది నవ్వుతూ .

ఆమె నవ్వులో ఎన్నో భావాలు.

కసి కోపం ద్వేషం పగ ప్రతీకారం అన్నీ ఒకే అర్థంలో వచ్చే నానార్థాలుగా కనిపిస్తున్నాయి.

మరో కొద్ది సేపటిలో ఆ బోటు ప్రమాదకరమైన ఆ దీవిలోకి ప్రవేశిస్తుంది. మొదటిసారిగా ఆ దీవి విస్తుపోయే సంఘటన జరగనుందని ఎవరూ ఆ క్షణం ఊహించలేరు.

ప్రమాదకరమైన ఆ దీవిలో ప్రమాదమే భయపడే ఓ సంఘటన జరుగనుంది.

ఒక ప్రయోగానికి వేదిక కానుంది.

ఆమె ఎర్విక్

సైంటిస్ట్ ...

విశ్వమానవాళి ఆరోగ్యం కోసం ఎన్నో మందులను కనిపెట్టిన ఆమె తొలిసారి ఒక వైరస్ ను కనిపెట్టింది.

ఆ వైరస్ ను ప్రయోగించబోతుంది.అతి ప్రమాదకరమైన ఆ వైరస్ పేరు "పనిష్మెంట్"...వైరస్ పనిష్మెంట్

## వాళ్లిద్దరూ ...

అది మానవుల కాలంలో ...నిప్పును సృష్టించడం ఎలానో తెలియని కాలంలో రెండు చెకుముకి రాళ్లు తమ రాపిడితో నిప్పును అందించాయి.ఆ చెకుముకి రాళ్లు కాలక్రమంలో అంతరించిపోకుండా విధాత రతీ మన్మధుల చేతికి అప్పగించాడు.చెకుముకి రాళ్లు రతీ మన్మథుల దేహలలోకి ప్రవేశించి స్త్రీ పురుషుల దేహాల కోర్కెలలో నిలిచి, ఆ దేహాల రాపిడిలో కలిసి ...వారిలో కోరికల అగ్గిని రాజేస్తూ తమ జన్మను ధన్యం చేసుకున్నాయి.

ఒకపుడు వంట కోసం మంట ను సృష్టించి,ఇప్పుడు దంపతుల మధ్య కోరికల మంటను పుట్టిస్తూ...సాహో అనిపించుకున్నాయి చెకుముకి రాళ్లు.

***

వెన్నెల నిట్టూర్చింది

కిలికించితాలు మూగబోయాయి

విరహం చిన్నబోయింది

రాజభవనాన్ని తలపించే ఆ శృంగార సౌధం విస్తుపోయింది.

స్వర్గాన్ని తలదన్నే ఆ శయనాగారం కళ్ళు గారాలు పోతూ సమాగానికి వేదికగా మారడానికి ఉవ్విళ్ళూరుతున్నాయి.

***

మూడవ అంతస్తులో వున్న బాల్కనీ లో నిలబడి ఆకాశం వంక చూస్తోంది విభ్రమ

ఆమెకు ఆరడుగుల దూరంలో నిలబడి వున్నాడు సిద్ధార్థ.

ఆరు దేశాల్లో పదహారు కంపెనీలు...వందకు పైగా బ్రాంచీలు...వేలాది మంది ఉద్యోగులు..

కాలు కదిపినా వెన్నంటి వుండే బౌన్సర్లు...

రోల్స్ రాయల్...రేంజ్ రోవర్ బియం డబ్ల్యూ కార్లు...

గెస్ట్ హౌస్ లు...రిసార్ట్ లు...

ఇవ్వన్నీ తన విభ్రమ ముందు దిగదుడుపు అనుకునే సిద్ధార్థ కళ్ళు తన ప్రాణబెస్స్ ..ఇష్టబెస్స్ నడుం మీద ల్యాండ్ అయ్యాయి.

తనకిష్టమైన నడుం..అంత కన్నా ఇష్టమైన నడుం మడత ...

ఎప్పుడూ అక్కడ తన పెదవులతో సేద తీరాలనుకుంటాడు. అలాగే వెళ్లి ఆమెను గట్టిగా హత్తుకోవాలన్న కోరికను కొద్ది క్షణాలు వాయిదా వేసుకున్నాడు. ఎందుకంటే తెల్లవారితే వాళ్ళ పెళ్లి రోజు...పదహారు వసంతాలు పూర్తి చేసుకున్న పండుగ రోజు...

మొదటిసారిగా తన భార్యకు...పెళ్లి రోజు ఎలాంటి కానుక ఇవ్వాలో అర్థం కాలేదు.

ఎందుకో తెలుసుకోవాలంటే కాలాన్ని వెనక్కి తిప్పాలి.

***

విభ్రమ..సిద్ధార్థ

వీళ్ళ పరిచయానికి సముద్రుడే సాక్షి.

సిద్ధార్థ అప్పుడప్పుడే ఎదుగుతోన్న బిజినెస్ మేన్...తీరిక సమయాల్లో సైకత చిత్రాలు వేస్తుంటాడు.

ఓ వెన్నెల రాత్రి సముద్ర తీరాన ఇసుక రేణువులతో ముచ్చటిస్తూ...చేతి వ్రేళ్ళతో వాటిని సృజిస్తున్నాడు.

అతని చేతి వ్రేళ్ళకు పరవశించిన సైకత రేణువులు అతని కళ్ళ ముందు సైకత చిత్రమై నిలిచాయి.

అతని మనో ప్రపంచంలో స్వప్నమై నిలిచిన సౌందర్యం ప్రాణం పోసుకున్నట్టు....

సరిగ్గా అప్పుడే ఓ కెరటం ఆ సైకత చిత్రాన్ని తన కౌగిలో బంధించాలని .ఆక్రమించాలని ముందుకు దూసుకు వస్తుంది.

అప్పుడు జరిగింది ఆ అద్భుతం.

సిద్ధార్థ చేతిలో ప్రాణం పోసుకుంటోన్న సైకత చిత్రాన్ని సంభ్రమాశ్చర్యాలతో చూస్తోన్న విభ్రమ ...

# సాధించండి...సాధించకండి

"గది ఆమె మదిలా చీకటిగా వుంది.

ముప్పయి మూడేళ్ళ రాగిణి ఏడుస్తూ కూచుంది.

ఆఫీసు నుంచి రాగానే కనీసం ఫ్రెషప్ కూడా కాలేదు.

ఆఫీసు లోజరిగిన  సంఘటన ఆమెను వెంటాడుతుంది.

రాగిణి  రిలీఫ్ కావాలి. తన దగ్గర వున్న ఫైల్స్ సంబంధిత సెక్షన్ లో సంబంధిత అధికారికి అందించింది.

కథ అక్కడే మొదలైంది.ఇంకా కొన్ని ఫైల్స్ వున్నాయని నోట్ తో ఆమె కు షాక్  ఇచ్చింది ఆ అధికారి.

అ ఆఫీసులో రాగిణి కి చాలా కాలం గా ఎదురవుతున్న వేధింపు .

ఆమె స్వతంత్ర  వ్యక్తిత్వం పై వాళ్లకు నచ్చలేదు.

రాగిణి ముక్కు సూటి తనం ...తన పని తను చేసుకుపోయే వ్యక్తిత్వం వల్ల ఆమె వారికి శత్రువుగా మారింది.

లైంగిక వేధింపులు ,పని ఒత్తిడి పెంచడం... లాంటివి రాగిణి మీద ,ఆమె ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపించాయి, ఒక విధంగా ఒంటరి పోరాటం.

రాగిణి లాంటి వాళ్ళు చాలా మంది  వున్నారు.

అది ప్రభుత్వ కార్యాలయం కావచ్చు.కార్పోరేట్ కంపెనీ కావచ్చు.

వేధింపులు మాత్రం కామన్.

"మా వ్యక్తిత్వాన్ని,అస్తిత్వాన్ని తాకట్టు పెట్టుకుంటేనే ఉద్యోగం చేయగలమనే పరోక్ష సంకేతాలు రావడం దురదృష్టకరం"ఇది సుమతి (పేరు మార్చబడింది) అనే ఉద్యోగిని ఆందోళన.

## అక్షర జనని..అభివందనం ...

అమ్మంటే ఇష్టం

అక్షరాలంటే ఇంకా నా కిష్టం

నేను పిలిచిన అమ్మలోనే "అ"క్షరం ఉందిగా...

తొలిపిలుపులోనే తొలిఅక్షరం

నాన్నా అన్న పిలుపులో

అక్కా అన్న అనుబంధంలో

బిడ్డపై చూపే మమకారంలో...

సృష్టిలోని ప్రతీ ప్రాణిని పిలిచే పిలుపులో...

మనం మాట్లాడే మాటలో...

పంచుకునే అనుబంధంలో...వున్న అక్షరాలు...

అచ్చులు...హల్లులు..,నా హృదయస్పందనలు....

అమ్మ ఒడిలో కూచోని చదివన అక్షర వర్ణమాల....

సాహితీ వర్ణచిత్రంలో అద్దిన రంగులెన్నో....

నాన్నా చేయి పట్టుకుని నేర్పించిన వ్యాకరణంలో

నేను నేర్చుకున్న అక్షర వర్ణాలెన్నో ...

అక్షరమా...నీకు వందనమా...

నాకు జన్మనిచ్చి,నాకు ఉనికినిచ్చిన

అమ్మా.. నీకు పాదాభివందనం...

నాన్నా .. నీకు శిరస్సు వంచి అభివందనం.... .

## కష్టాల్లో వున్న నేస్తానికి స్నేహహస్తం నువ్వు కావాలి

ఎదుటివారి సంతోషాలకు కారణం నువ్వు కావాలి
ఎదుటివారి సంతోషపెట్టడానికి అబద్ధం చెప్పు...
కానీ నిజాన్ని నీ అవసరానికి,అబద్ధాన్ని నీ స్వార్థానికి వాడుకోకు.

నేను... అమ్మ వెచ్చని గర్భంలో హాయిగా నిద్ర పోతూ..
ఎప్పుడెప్పుడు నన్ను తన కడుపున మోస్తున్న అమ్మను చూడాలని..
ఎప్పుడెప్పుడు నా జన్మకు కారణమైన నాన్న చేతుల్లో వాలిపోవాలని క్షణాలని
లెక్కిస్తూ,ఋతువులను పలకరిస్తూ..
అమ్మ పురిటి నొప్పులను ఆహ్వానంగా భావిస్తూ...
ఎదురుచూస్తోన్న క్షణాన ..
. నా మరణ శాసనానికి భ్రూణహత్య సంతకాన్ని చేస్తూ...
నాన్నా నిన్ను చూడకుండానే..
అమ్మా అని అమ్మను పిలవకుండానే మరణాన్ని కానుకగా ఇస్తావా?
నాన్నా నన్ను చంపొద్దు...
(భ్రూణ హత్యలను నిరసిస్తూ..

**సమస్యల పద్మవ్యూహంలో**

రాకాసుల రణరంగంలో

చుట్టుముట్టే రాబందుల డెక్కల కౌగిలిలో

అడుగుపెట్టిన  పడతి...

పద్మవ్యూహాన్ని చేధించే ఆదిశక్తిగా మారితే

రాకాసుల అసురయుద్ధాన్ని సంహరించే త్రిశూలమై...

రాబందుల రెక్కలను తెగనరికే ఆయుధమై...

ఒంటరితనమే సైన్యమే...

ఆమె ఒక సైన్యమై...

గంజాయి వనాన తులసి మొక్క...

అవని గర్భాన ఊపిరి పోసుకున్న ధీర వనిత...

సర్వమతాల సారం

భారతీయుల సామరస్య సూత్రం

మతమేదైనా మనమంతా ఒక్కటేనోయ్...

భారతీయతే నా మతం...

సర్వజన అభిమతం...

పుట్టినరోజు చరిత్రలో ఒకరోజు మాత్రమే కొందరికి

కానీ ఆ వ్యక్తి సాధించిన విజయాలు .

చేరుకున్న ఉన్నతస్థానాలు

సాధించిన కీర్తి ప్రతిష్టలు...

ఆ వ్యక్తిని ఓ చరిత్రగా మారుస్తాయి.

**ఆత్మ ----**

సృష్టి ప్రారంభమైన వేల వేల తరువాత ఒకానొక నిశి రాత్రి

ఈ నిశబ్ద ధాత్రిలో ,,,,,

నిర్వికారంగా ,నిర్భితిగా,,,మృతువు యమపాశంకుడా

తనను ఏమీ చేయలేదన్న ధీమాగా

నిప్పు తో కాల్చలేని ,నీళ్ళతో తడపజాలని

ఒక తేజోవంతమైన ఆకారం ,సృష్టి స్వరూపాని విశ్వరూపమై కనిపిస్తూ

విశ్వసత్యాన్ని భోదిస్తూ ,,,,

అక్కడ ,,

సమస్త ప్రాణులు

చేరే మరుభూమిలో

ఆ ఆకారం , ఆ దేవదేవుని ఆనతిలో స్వర్గాన్ని వరంగా పొంది ....

వేదాంత తత్వాని ,,,,

జీవిత సత్యాన్ని ,,, వివరిస్తూ గళం ,,, విప్పింది

నా కలం ఆ కథనాన్ని మీ ముందు పరచింది నా కలం నా కథనాన్ని మీ ముందు పరచింది ,,,

ఆ స్వరం , ఆ గళం మరేవరో కాదు

నాలో...మీలో ... మనలో వున్న

ఆ ......త్మ

**ఆకాశంలో సగమైన స్త్రీ సముద్రమంత కన్నీటిని వర్షిస్తుంది .**

అమ్మతనానికి అర్థం చెప్పి,

ఆలిగా సగభాగమై,

తోబుట్టువుగా అనురాగాన్ని పంచుతూ...

భూమాతగా ప్రకృతిని భుజస్కంధాలపై మోస్తోంది మహిళ

ఎవరికి వారు నిర్ణయించుకోవడానికి మహిళ ఒక జీవంలేని బొమ్మ కాదు.

శివశక్తి... ఆది శక్తి...

మహిళా స్వేచ్ఛను మహిళల  హక్కుగా గుర్తించేది ఎవ్వరో...ఎప్పుడో...ఎక్కడో.?

స్వేచ్ఛ ఒకరు ఇచ్చేది కాదు...గౌరవించేది.అని గుర్తించి గౌరవించేది ఎప్పుడో?

మహిళల స్వేచ్ఛను గౌరవిద్దాం..అనే ఆలోచన ప్రతీ ఒక్కరిలో కలిగేదెప్పుడో?

మహిళలు అయినా,పురుషులు అయినా అందరూ సమానమే..

మనం మనుష్యులం...

ఒకరి మీద దాడి చేసే అధికారం..ఎవరిచ్చారు ? చట్టంలో అందరికీ ఒకే స్వేచ్ఛ

ఇవ్వబడింది.

మనల్ని మనం గౌరవించుకుందాం. ఒకరినొకరు గౌరవించుకోవాలి.

ఒకరి ఒకరు తోడుగా నిలబడాలి.

నువ్వు మాతోనే వున్నావ్..మాతోనే ఉంటావు ...

నాన్ననే పదం ఉన్నంత వరకూ ...సృష్టి ఉన్నంత వరకూ...

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Konni+Kathalu+Marikonni+Kavitalu](http://kinige.com/book/Konni+Kathalu+Marikonni+Kavitalu)**

* * *